కర్నూలు | నంద్యాల వార్త

23 జూలై 2025 బుధవారం పేజీలు 4

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మోసం జరిగింది -పత్తికొండ మాజీ ఎమ్మెల్యే

: గోవర్ధనగిరిలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ

వెల్దుర్తి,జులై22,ప్రభాతవార్త :

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో వైకాపా జిల్లా,మండల,గ్రామనాయకులతో కలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆమె గ్రామానికి చేరుకోగానే వైకాపా నాయకులు స్వాగతం పలికారు.మహిళలు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు.ఆమె నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాబు పాలనలో జరిగిన మోసాలను

ప్రజలకు వివరించారు.గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు ప్రతి నెల సంక్షేమపథకాలు వచ్చేవని,నేడు ఏడాది తర్వాత కూటమి ప్రభుత్వం సంక్షేమపథకాలు ఇవ్వకుండా నిబంధనల పేరుతో చాలా మందికి తల్లికివందనం,అన్నదాత సుఖీభవ జాబితాలో సైతం లబ్దిదారుల పేర్లు లేకపోవడం విచారకర మన్నారు.జగనన్న పాలనలో అందిన పథకాలు ఏవో నేడు కూటమి ప్రభుత్వపాలనలో అందని పథకాలు ఏవో ప్రజలందరికి ఇంటింటికి వెళ్లి వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,నాయకులు శరభారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాంరెడ్డి,గోవర్ధనగిరి సర్పంచ్ యల్లరాముడు, కాంతారెడ్డి, రంగారెడ్డి, కేశవ్,సీతారామయ్య,శేఖర్‌చౌదరి,రంగన్న,అనిల్‌రెడ్డి,జి.యస్. ఆరిఫ్,మధు తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త జోక్యంతో ... పోలవరం నిర్వాసితులకు న్యాయం

: బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు

కర్నూలు, జూలై 22, ప్రభాతవార్త :

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులలో కొందరికి అన్యాయం జరగడంపై లోకాయుక్త స్పందించి విచారణ చేపట్టింది. ఆ మేరకు బాధితుల ఫిర్యాదును సమర్థిస్తూ వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంది. పోలవరం ప్రాజెక్టు పునఃనిర్మాణం మరియు పునః నిర్మాణ ప్యాకేజీ కింది నిర్వాసితులకు సరైన పరిహారం అందజేయడం ద్వారా పౌరుల హక్కులను వరిరక్షించడంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త సంస్థ మరోసారి కీలక పాత్ర వహించింది. పోలవరం ప్రాజెక్టు క్రింద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ప్రయోజనాల నుండి తమను మినహా ఇంచటంపై నల్లాల వెంకట రమణమ్మ మరియు నల్లాల శేషగిరి లోకాయుక్త లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదిదారుల నివాసాలు ప్రభావిత ముంపు ప్రాంతంలో ఉన్నప్పటికీ... వారిని లబ్దిదారుల జాబితాలో చేర్చకపోవటంపై లోకాయుక్త సంస్థ విచారణ చేపట్టింది. వారి ఫిర్యాదులో న్యాయం ఉందని తేల్చడంతో పాటు.. బాధితులకు లబ్ధి చేకూర్చాలని ఆదేశించింది. ఆ మేరకు ధవలేశ్వరం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్వాహకుడు జిల్లా జాయింట్ కలెక్టర్ లోకాయుక్తకు నివేదిక సమర్పించారు. అందులో ఫిర్యాదిదారులను సప్లమెంటరీ డ్రాస్ట్ ఆర్ అండ్ ఆర్ పథకంలో చేర్చరని, మరియు ఫిర్యాదిదారులకు ఇంటిస్థలం కేటాయింపుతో పాటు రూ.6,36,000 మరియు రూ.25,000 ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద చెల్లించబడిందని నిర్ధారించారు. కుమ్మరి లోవ గ్రామం, తుని మండలం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా లోని అన్ని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల ప్రయోజనం కోసం ప్రభుత్వం రూ.9.50 కోట్లు మంజూరు చేసింది. ఈ ఫిర్యాదు వలన ఫిర్యాదిదారులతో పాటు ఇతర ప్రభావిత కుటుంబాలకు కూడా ప్రయోజనాలు అందించబడ్డాయి. ఫిర్యాదిదారుల సమస్య పరిష్కరించబడిందని ఉపలోకాయుక్త జస్టిస్ పి. రజిని పేర్కొంటూ కేసు క్లోజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో మరియు పునరావాస విధానాల పారదర్శకతను అధికారులు అమలు చేయటంలో లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త కృషి చేస్తుందని పేర్కొంది.

వీఆర్వోల చిట్టా..అక్రమాల పుట్ట..!

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లోని.. రెవెన్యూ కార్యాలయాల్లో వీఆర్వోల అవినీతి తారా స్థాయికి చేరింది. పైసలు ఇవ్వనిదే పనిచేయడం లేదు. అవినీతి కార్యక్రమాలకు తహసీల్దార్ కార్యాలయాలను అడ్డాగా చేసుకొని సాగిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఒకరి పేరు తొలగించి మరొకరి పేరు చేర్చడం, రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఒకరి భూమిని మరొకరి పేరిట రాయడం, రికార్డుల్లో ఉన్న పేర్లను కంప్యూటర్లలో నమోదు చేయకపోవడం, పట్టా పాస్ పుస్తకాల కోసం వచ్చిన వారిని తమ చుట్టూ తిప్పుకోవడం పరిపాటిగా మారింది. ఇటీవల జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే పలువురు వీఆర్వోలను కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేయగా, మరి కొంతమంది వీఆర్వోలను ఏసీబీ అధికారులకు చిక్కడాన్ని బట్టి చూస్తుంటే జిల్లాలోని పలు వీఆర్వోల అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ఇట్టే అర్థమవుతోంది. రెవెన్యూ అధికారుల అక్రమాలను మించి వీఆర్వోల అక్రమాలు జరుగుతుండటం గమనార్హం..!

- అవినీతికి కేరాఫ్ పలు రెవెన్యూ కార్యాలయాలు
- తారా స్థాయికి చేరిన అవినీతి
- పాసు పుస్తకం కావాలంటే చేయి తడపాల్సిందే
- తహసీల్దార్ల కనుసన్నల్లో అవినీతి
- భూ రికార్డుల్లో ట్యాంపరింగ్లు
- భూమి లేకున్నా ఉన్నట్లు రికార్డులు
- సామాన్యులను జలగల్లా పీక్కుతింటున్న వైనం
- ఏసిబి నిఘా ఏది..!?

కర్నూలు జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి :

హెచ్చరిస్తున్నా.. చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారా..? ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా.. అవినీతి శాఖ దాడులు జరుపుతున్నా అవినీతి అధికారులు ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు ఉద్యోగులు తమ చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారు. సులభంగా సంపాదించాలనే అత్యాశతో రకరకాల అక్రమ మార్గాలతో ప్రజల్ని ముప్పు తిప్పలు పెడుతూ తమ అవినీతి సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ఏసిబి అధికారులు పలు మండలాల్లో దాడులు నిర్వహించి పలువురు అక్రమార్కులను పట్టుకున్నా.. అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఉద్యోగుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేయరాదని స్పష్టంగా పేర్కొన్నారు. అంతేగాక ఎవరైనా అవినీతికి పాల్పడినా ఏసిబికి సమాచారం ఇవ్వాలని బహిరంగంగానే ఇటు ప్రభుత్వం అటు ఏసిబి అధికారులు ప్రకటనల ద్వారా పేర్కొంటున్నారు. అయినప్పటికీ ప్రతినిత్యం లంచాల ముసుగులో అవినీతి సంపాదనతో అక్రమార్జనకు అలవాటుపడ్డ కొందరు అధికారులు చాకచక్యంగా ప్రజల నుండి డబ్బులు వసూళ్లు చేసుకుంటున్నారు. నిఘా

ఏది..? జిల్లాలోని పలు రెవిన్యూ కార్యాలయంలో వసూళ్ల వీఆర్వోలపై ఏసిబి నిఘా..? లేకపోవడంతో ఇలాంటి వీఆర్వోలు అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించే అవకాశం లేకపోలేదు. అంటున్నారు రైతులు. పైసలు ఇవ్వనిదే ఫైల్ కదలడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అవినీతి కార్యక్రమాలకు రెవిన్యూ కార్యాలయాన్ని అడ్డాగా చేసుకొని విఆర్వోలు వసూళ్లకు పాల్పడుతున్నాడనే విమర్శలు ఉన్నాయి. కొంతమంది విఆర్వోలు రెవిన్యూ రికార్డులో ఒకరి భూమిని మరొకరి పేరు మార్చడం, రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఒకరి భూమిని మరొకరి పేరిట రాయడం, రికార్డుల్లో ఉన్న పేర్లను కంప్యూటర్లలో నమోదు చేయకపోవడం, ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్, పట్టా పాస్ పుస్తకాల కోసం వచ్చిన వారిని తమ చుట్టే తిప్పుకోవడం పరిపాటిగా మారిందని కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారులు వాపోతున్నారు. విఆర్వోల అక్రమ వసూళ్లపై ఆసక్తికర చర్చలు వినిపిస్తున్నాయి. ఆ విఆర్వోల నుంచి ఇన్నాళ్లు తాము ఎదుర్కొన్న ఇబ్బందులు, సతాయింపులను భాదితులు నెమరేసుకుంటున్నారు. రెవిన్యూ రికార్డుల్లో...ఒకరి పేరు తొలగించి మరొకరి పేరిట రాయడం, రికార్డులో ఉన్న పేర్లను కంప్యూటర్లలో నమోదు చేయకపోవడం, ఇలా కొన్ని ఫైల్ పెండిగ్లో ఉంచి తమ చుట్టూ తిప్పుకోవడం, తహశీల్దార్ సంతకాలు చేసి దరఖాస్తులను విచారణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ..ఇలా ప్రతి పనికి, అవసరానికో (రేటు) ఫిక్స్ చేసి ముడుపులు ముడితేనే పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఏసిబి అధికారులు స్పందించి అవినీతి విఆర్వోలపై నిఘా ఉంచి పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ

కర్నూలు, జూలై 22 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను మహిళా కమిషన్ చైర్ పర్సన్ సందర్శించి, అక్కడ ఉన్న బాధిత మహిళలతో మాట్లాడారు.. వారి కష్టాలను తెలుసుకుని, ఓదార్చారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం మహిళా కమిషన్ చైర్ పర్సన్ మీడియా తో మాట్లాడారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మహిళల భద్రత కు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఒక ఘటన జరిగిన తర్వాత రావడం కాదు, ఘటనలు జరగకుండా నిరోధించడం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు.. అందులో భాగంగానే ఆడపిల్లలకు అవగాహనా సదస్సులు నిర్వహించి, చైతన్యం తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో పర్యటించి అవగాహనా సదస్సుల్లో పాల్గొంటున్నామన్నారు..ఈ కేంద్రాల్లో మహిళా అధికారులు మాత్రమే ఉంటారని తెలిపారు మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా ఈ సెంటర్ ద్వారా చట్ట పరంగా సాయం చేయడంతో పాటు కొన్నిరోజులు షెల్టర్ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు.. మహిళా పోలీస్ స్టేషన్ తో సమన్వయం చేసుకుని, మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ పిడి నిర్మల, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో.. మినీ వైన్స్ షాప్స్..!

: విచ్చలవిడిగా మద్య అమ్మకం.
: డాబాల్లో కర్ణాటక మద్యం సప్లై.
: పర్యవేక్షణలో పోలీసులు విఫలం?
: నామమాత్రంగా ఎక్సైంజ్ అధికారులు కేసులు..?

ఆదోని రూరల్ జూలై 22 ప్రభాతవార్త : గ్రామాల్లో నీటి సమస్య ఉందేమో కానీ మద్యం దొరకదన్న సమస్య ఏ గ్రామంలో కనిపించదని ఆరోపణలు. కొన్ని గ్రామాల్లో ఏకంగా మినీ వైన్ షాప్ మాదిరిగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని మద్యం విక్రయిస్తున్నారని పోలీస్ మరియు ఎక్సైంజ్ అధికారులు మాత్రం దాడులు నిర్వహించకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మరోవైపు ఇన్ డైరెక్ట్ గా పోలీసులే సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా మినీ వైన్ షాపులు నిర్వహించే వారిని పట్టుకోకూడదని వెళితే మినీ వైన్స్ అపాచీమాండ్లకు ముందస్తు సమాచారం అందుతుందని ఈ విధంగా సమాచారం వెళ్లడం ద్వారా వైన్ షాప్ యజమానులు లోగుట్టు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ప్రజలు మద్యం విక్రయిస్తున్న వారిపై సమాచారం అందిస్తే ఎలాంటి దాడులు చేయకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. అంతేగాక పోలీసులు వెంబడి పడితే మినీ వైన్ షాప్ యజమానులకు సమాచారం అందుతుందని పోలీస్ అధికారులు వచ్చేపాటికి తీరా లోకేషన్లో ఏమీ ఉండదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు వస్తున్న సమాచారం మినీ వైన్ షాప్ యజమానులకు సమాచారం అందుతుందంటే ఇక ఏ స్థాయిలో మధ్యమమ్ముతున్నారు అని పలు అనుమానాలకు తవిస్తుంది. వైన్ షాప్ నుంచి తెచ్చుకున్న మద్యం బాటిల్ పై అదనంగా 30 నుంచి 60 రూపాయలు వరకు ధర విక్రయిస్తూ మందుబాబుల జోబులకు చిల్లులు వేస్తూ విరి వ్యాపారం మూడు పూలు ఆరకాయలుగా కొనసాగుతు మద్యం నిర్వాహకులు జోబులు కుంటున్నారు. రూరల్ పరిధిలోని పెద్ద హరివాణం గ్రామం ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో పెద్దహరివాణం గ్రామంలోని దాబాల్లో కర్ణాటక మద్యం యదేచ్చగా విక్రయిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్న పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఆరోపణ. అలాగే పెద్దతుంబలం గ్రామంలో చికెన్ సెంటర్లలో చికెన్ ఫ్రై తింటూ యదేచ్చగా మద్యం సేవిస్తున్నారని ఇక్కడ కూడా మినీ మినీ దాబాల మాదిరిగా చికెన్ ఫ్రై సెంటర్లో కొనసాగుతున్నాయని ఆ గ్రామంలోనే పోలీస్ స్టేషన్ ఉన్న పోలీసులు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైంజ్ అధికారులు మాత్రం నామమాత్రపు దాడులు చేసి నామక వస్తి కేసులు రాస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయం

పాములపాడు రూరల్, జూలై, 22, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మిట్టకందాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరయి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధి సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్యం అన్నిరకాలుగా రాష్ట్రం అభివృద్ధి చేందేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, డిప్యూటి తహశీల్దార్ పటాన్ బాబు, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు హరినాథ్‌రెడ్డి, గోవిందు, వెంకటేశ్వర్‌రావు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హయాంలో.. రాష్ట్రం అభివృద్ధి

- దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

గడివేముల, జూలై22, ప్రభాతవార్త;

కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని దుర్వేసి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీడీపీ నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి యేడాదిలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం

చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మొదటి యేడాది దాదాపు 11 వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరిచాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు ఆదెన్న, పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ అంగజాల గీత, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, వంగాళ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బిడుదూరి సీతారామిరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, పంట దిలీప్ కుమార్‌రెడ్డి, దుర్వేసి విజయభాస్కర్ యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, మండల నాయకులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారానే.. రైతుల అభివృద్ధి సాధ్యం

గోనెగండ్ల,జూలై,22,ప్రభాతవార్త

సహకార సంఘాల ద్వారనే రైతుల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.మంగళవారం గోనెగండ్ల సహకార సంఘం అవరణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మండల పాలక వర్గ సభ్యులు ప్రమాణా స్వీకార కార్యక్రమం జరిగింది.అంతకు ముందు గంజహళ్లి రోడ్డు నుంచి సహకార సంఘం కార్యాలయం వరకు టీడీపీ నాయకులు బీవీ తో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్వీ రామాంజి నేయులుని,డైరెక్టర్‌లు గా కడపల రమేష్,కురువ వెంకటేశ్వర్లతో ప్రమాణా స్వీకారం చేయించారు.బీవీ దగ్గర ఉండి వారిని తమస్థానాలలో కూర్చోపెట్టారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష పదవీబాధ్యతలు చేపట్టిన రామాంజినేయులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి,వారికి రుణాలు,ఎరువులు,అందిస్తామని ఎమ్మెల్యే తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము

కానివ్వమన్నారు.తమను ఈ పదవులకు ఎంపిక చేసిన ఎమ్మెలే్య బీవీ జయనాగేశ్వరరెడ్డికి రైతులకు,టీడీపీ కార్యకర్తలకు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య,మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు,బేతాళ బడేసా, గ్రామ సర్పంచ్ హైమావతి,అడ్వకేట్ చం ద్రశేఖర్, వెంకటేశ్వర్లు,నూరఅహ్మద్,రమేష్‌నాయుడు,టౌన్ అధ్యక్షుడు రహంతుల్లా,కాంట్రాక్టర్ షేక్షావలి, భారతం రహంతుల్లా,చిన్ననేలటూరు నాగన్న, హరికృష్ణ,అలువాల సర్పంచ్ డా.భాషా, మిన్నల్లా, ఫకృద్దిన్,మాభాషా,హెచ్ కైరవాడి తిమ్మరెడ్డి జయరామ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

ః జగన్ చేసిన పాపాలు పండుతున్నాయి

గత ఐదేళ్లు జగన్ చేసిన పాపాలు ఇప్పుడు పండుతున్నాయి.ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి ఇక మాజీ సీఎం జగన్‌ను ఇక దేవుడు కూడా కాపాడలేడని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆయన పర్యటించారు.గ్రామంలోని చాకలి వీదిలో నరేదా నిధులు రూ.43లక్షలతో నిర్మించిన్న సీసీరోడ్డు,డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రాయలసీమ రైతులకు, ప్రజలకు, నిరుద్యోగులకు చేసిన మోసం అంతా ఇంతాకాదని ఇక రైతులకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. ఆర్‌డీఎస్, వేదవతి,గుండ్రేవుల,ప్రాజెక్టులను ఎక్కడివి అక్కడే నిలిపివేసిన పాపం ఆయనకు వెంటాడుతుందని రాయలసీమ క్యాన్సర్ గడ్డ లాంటివాడని ప్రజలు అపరేషన్ చేసి తీసివేయాలని ఆయన

ఎరువుల కొరత లేకుండా చేస్తా..

: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి.

ఆదోని రూరల్ జూలై 22 ప్రభాతవార్త :

యూరియా కొరత ఉందని ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ప్రతి రైతుకు అవసరమైనంత యూరియాను సప్లై చేయించే బాధ్యత నేను తీసుకుంటామని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో గల కెడిసిఎంఎస్ కేంద్రం నందు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు తమకు యూరియా దొరకట్లేదని కొంచెం సంయమనం పాటిస్తే ప్రతి రైతుకు అందేలాగా చూస్తానని హామీ ఇచ్చారు, అలాగే రైతుల యూరియాను తక్కువ మోతాదులో వాడాలని వ్యవసాయ పరిశోధకులు చెబుతున్న మాటలను గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బ్యాగు పైనే దాదాపు 2000 రూపాయలు సబ్సిడీ ఇస్తోందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాటితో పాటు అన్ని రసాయన ఎరువులపై సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. ఆదోని లో ఏ రైతు ఏ ఒక్కరికి బస్తాపై ఉన్న ధరను మించి ఒక్క పైసా కూడా ఎక్కువ ఇవ్వద్దని అలాగే బయట ఫర్టిలైజర్ షాపులలో యూరియా కొనడానికి వేరే మందు షాక్కుగా చూపి కొనమంటే అలాంటి వారి విషయాలను అధికారులకు గానీ తనకు గాని ఫిర్యాదు చేస్తే ఎరువు దుకాణాల పైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి

- బాధితులకు అండగా టీడీపీ ప్రభుత్వం
- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, జూలై22, ప్రభాతవార్త;

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను మంగళవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హృద్రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్

ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. బాధితులకు అండగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో సమస్యలు పరిష్కారం..!

– మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ – క్రిష్ణగిరి ఫిల్టర్‌కు మరమ్మత్తులు,పైపులైన్ లీకేజి పనుల పూర్తికి చర్యలు.. – స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో డ్రైనేజి సమస్య పరిష్కారం.. – వెల్దుర్తి ప్రజల సౌకర్యార్థం బ్రహ్మేశ్వరమైన్స్ వద్ద త్రాగునీటి పైపులైన్‌కు

వెల్దుర్తి, జులై22, ప్రభాతవార్త :

పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో వెల్దుర్తి పట్టణంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేసినట్లు తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మంగళవారం తెలిపారు.వెల్దుర్తి పట్టణ ప్రజలకై క్రిష్ణగిరి రిజర్వాయర్ వద్ద ఫిల్టర్‌ను ఏర్పాటుచేసి వెల్దుర్తికి పైపులైన్ వేశారు.ఆ స్కీమ్ నుంచి వివిధ కారణాల చేత వెల్దుర్తి ప్రజలకు త్రాగునీటి సరఫరా జరగలేదు.దీంతో తాము పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంతో అధికారులు క్రిష్ణగిరి ఫిల్టర్‌కు మరమ్మత్తులు, పైపులైన్ లీకేజి పనుల పూర్తికి చర్యలు తీసుకున్నారన్నారు.స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలోకి అల్లీపీరా భజనమందిరం నుంచి వచ్చిన డ్రైనేజితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి రావడంతో హెచ్ఎం, ఉపాధ్యాయులు, భజనమందిరం కమిటీ సభ్యులతో మాట్లాడి మీ భజనమందిరంలోనే డ్రైనేజీ వేసుకోవాలని సూచించారు.అందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.డ్రైనేజీ ఏర్పాటుకు స్వంతంగా ఖర్చు చేస్తామని వారికి మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్ హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారం అయ్యింది. అదేవిధంగా గత కొన్ని రోజులుగా వెల్దుర్తి పట్టణ ప్రజలు త్రాగునీటి సమస్యలతో అల్లాడుతున్నందున వెల్దుర్తి ప్రజల సౌకర్యార్థం బ్రహ్మేశ్వరమైన్స్ వద్ద త్రాగునీటి పైపులైన్‌ను తాను స్వంత నిధులతో వేయించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఆయన మేజర్ గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్, పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభ ద్రుడు,మాజీ జడ్పీటిసి ఐజయ్య, శ్రీనివాసులు, వడ్డెరసంఘం మండల అధ్యక్షులు వడ్డె మహేష్‌బాబు, వడ్డె మల్లికార్జున, విద్యాకమిటీ ఛైర్మెన్ రాజేష్, హరి, రంగస్వామి, రఘు, ఆర్‌డబ్ల్యూ ఎయస్ ఏఇ మునెప్ప,గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఆర్డీఓ

– నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం – ఆర్డీఓ భరత్‌నాయక్

దేవనకొండ, జూలై22, ప్రభాతవార్త ;

మండలకేంద్రమైన దేవనకొండలోని ఎరువుల దుకాణాలను మంగళవారం పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, వాటి బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచుకోవా లన్నారు. ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా అందించాలన్నారు. ఎరువులను మద్దతు ధరకే విక్రయించాలన్నారు. లేనిపక్షంలో షాపుల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వోలు, ఏఈఓలు రంగన్న, మల్లికార్జున, అబ్దుల్‌సలాం ఉన్నారు.

యువత మత్తు పదార్థాకలు దూరంగా ఉండాలి.

– సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్

దేవనకొండ, జూలై22, ప్రభాతవార్త;

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వ్యసనం–పర్యవసనాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడారు. తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. దుర్మార్గుల స్వార్థంతో పాఠశాలలు, కళాశాలలకు మత్తు పదార్థాలు విస్తరిస్తున్నాయన్నారు. మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి వీటి ప్రభావం తగ్గగానే మనస్సును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరలా తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించారు. డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం, కాలేయం దెబ్బతింటాయన్నారు. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయన్నారు. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయన్నారు. ఇంజెక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ఐవీ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కావునా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం సీఐ విశ్వనాథ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా ఇబ్బందులకు గురి చేస్తాయన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలన్నారు. డ్రగ్స్ జోలికి వెళ్లరాదన్నారు. సెట్కూరు పర్యవేక్షకులు శ్యాంబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

కౌతాళంయూరల్, జూలై22, ప్రభాతవార్త;

ఈనెల 20వ తేదీన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణమైన కర్ణాటక రాష్ట్రం దార్వాడకు చెందిన భక్తుల కారు ప్రమాదవశాత్తు ఎల్ఎల్‌సీ కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురిలో ఇద్దరు మరణించిన విషయం విధితమే. ఇందులో గల్లంతైన మణికంఠ మృతదేహం లభ్యమైనట్లు సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టణంలో ఎస్సీజిపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా

: ఇంటి, కుళాయి పన్నులు ప్రజలు సహకాలంలో చెల్లించండి : దళిత వాడలో సీసీ రోడ్లు, డ్రైనేజి కాల్వల, పారిశుద్ధ్య పనులు చేపడుతాం : మున్సిపల్ కమీషనర్ ఎల్.రమేష్‌బాబు

ఆత్మకూరు, జూలై22, ప్రభాతవార్త :

పట్టణంలో దళిత వాడలను అభివృద్ధి చేసే దిశగా మున్సిపల్ అధికార యంత్రాంగం పనిచేస్తుందని కమీషనర్ రమేష్‌బాబు మంగళవారం అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో ఇంటి, కుళాయి పన్నులు కట్టాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కలి ్పంచారు. శిథిలా వ్యవస్థలో చేరుకున్న సీసీ రోడ్లు, డ్రైనేజి కాల్వలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వర్షాకాలంలో కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ డ్రైనేజి కాల్వలు, పారిశుద్ధ్య పనులు, నూతన సీసీరోడ్డు నిర్మాణపనులు చేపట్టే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. దళిత వాడ కాలనీలలో డ్రైనేజి కాల్వలలో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు పిచికారి, పాగింగ్, తదితర మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కాలనీలో రోడ్డుకు ఇరువైపుల ఇబ్బందికరంగా ఉన్న మెట్లను తోలగించే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఇండ్ల స్థలాల పరిధిలో ఉన్న మేరకు మెట్లు వేసుకోవాలన్నారు. రోడ్డుపై మెట్లు నిర్మించుకోని ప్రజలకు ఇబ్బందులు పెడితే వాటిని తొలగిస్తామన్నారు. వీరి వెంటా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ షాహిద్, శానిటేషన్ ఇన్‌స్పేక్టర్ జీవన్, ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి జాతరకు పోలీస్ బందోబస్తు

– బందోబస్తును పర్యవేక్షించిన ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

ఆదోనిలీగల్, జూలై22, ప్రభాతవార్త;

ఆదోని పట్టణ శివారులో కొలువుదీరిన శ్రీ యల్లమ్మ తల్లి జాతర సందర్భంగా మంగళవారం గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తులో పాల్గొన్న పోలీసులకు ట్రాఫిక్ సీఐ పలు సూచనలు చేశారు. జాతరలో పాల్గొనే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. ఎలాంటి అంతరాయం, అసౌకర్యం కలగకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని విచారించాలన్నారు.

కామ్రేడ్ అచ్యుతానందన్‌కు ఘన నివాళి..

– అచ్యుతానందన్ సేవలు మరువలేనివి – సీపీఎం పార్టీ నాయకులు

ఆలూరు, జూలై22, ప్రభాతవార్త;

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ సీఎం కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సీపీఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి అన్నారు. సోమవారం ఆలూరులోని జ్యోతిబసు భవనంలో కామ్రేడ్ అచ్యుతానందన్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల వారసత్వానికి అచ్యుతానందన్ ఒక ముఖ్యమైన చిహ్నమని, కేరళ చరిత్రలో ఆయన జీవితం ఒక ముఖ్యమైన అధ్యాయమని చెప్పారు. ఆయన జీవితంలో ప్రజల పక్షాన నిలబడి గళం విప్పాడన్నారు. మూడుసార్లు ప్రతిపక్ష నాయకుడిగా, ఒకసారి సీఎంగా కేరళ ప్రజానీకానికి సేవలందించడంలో విశేష కృషి చేశశరన్నారు. రైతాంగ పోరాటాలు చేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని, పార్టీలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా తట్టుకుని జీవితంలో చివరి అంకం వరకు పార్టీకి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ అచ్యుతానందన్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు మైనా, కృష్ణ, ఈరన్న, విఠల్, గోవర్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలు తనిఖీ

పత్తికొండ, జూలై 22, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పత్తికొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.భరత్‌నాయక్ ఆధ్వర్యంలో ఏవో వెంకట్రాముడు, డిప్యూటి తహసిల్దార్ శ్రీదేవి మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలపై మంగళవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో ఎరువులు నిల్వలు ఉంచుకొని అధిక ధరలకు యూరియాతో పాటు ఇతర ఎరువులను లింక్ ద్వారా అమ్ముతున్నారని సమాచారం అందడం ద్వారా తనిఖీలు చేశారు. తనిఖీలో గోడౌన్లలో ఉన్నటు వంటి స్టాక్ విలువలు మరియు ఈ పాస్ మిషన్‌లో తేడాలను గుర్తించడం జరిగింది. వీటిని ఎప్పటికప్పుడు ఈ పాస్‌లో అప్డేట్ చేయడం ద్వారా ఫర్టిలైజర్స్ కొరత లేకుండా జిల్లాకు రావలసిన ఎరువులను అలాట్మెంట్ చేయడం జరుగుతుందని స్టాక్ నిల్వలు ఉన్నాయనుకొని రావలసిన ఎరువుల సైరైన సమయానికి రాకపోవడం వలన రైతులకు ఇబ్బందులు కలుగుతాయని, అమ్మకాలను ఖచ్చితంగా ఈపాస్‌లో అప్డేట్ చేసి నిలువలను తప్పని సరిగా నమోదు చేయాలి. ఎం.ఆర్.పి.ధరలకన్న ఎక్కువకు అమ్మినట్లు రుజువు అయితే చర్యలు తప్పవన్నారు. రైతులకు తప్పని సరిగా కొన్న బిల్లు ఇవ్వాలని తెలిపారు. అన్ని చోట్ల యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండ వినియోగించుకోవాలని వారు తెలిపారు.

పశువులకు వస్తున్న మద్దచర్మ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

గోనెగండ్ల, జూలై 22, ప్రభాతవార్త :

జిల్లాలో పశువులకు మద్ద చర్మ వ్యాధి సోకుతుంది ఆ వ్యాధి పట్ల పశువుల యజమానులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా పశుసంవర్ధనశాఖ ఉపస ంచాలకులు దుర్గా ప్రసాద్ కోరారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో పశుసంవర్ధనశాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.పశుసంవర్ధనశాఖతో జరిగే పలు సంక్షేమ కార్యక్రమాలు,టీకా కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధన శాఖ ఉపసంచాలకులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పశువులకు మద్దచర్యవ్యాధి సోకుతుంది.అందుకు గాను పశువులకు టీకాలు అన్ని కేంద్రాలలో వేస్తున్నామని తెలిపారు.దీన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను వేయించుకోవాలన్నారు.పశువులకు సబ్సిడీలో సమీకృత దాణ అందుబాటులో ఉందని తెలిపారు.ప్రతి పశువులకు ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ,అలాగే పశువైధ్యాధికారులు హెచ్ కైరవాడి డాక్టర్. నిర్మలదేవి,మహమ్మద్ అలీ, సహాయకులు పాల్గొన్నారు.

నేటి బాలులు రేపటి పౌరులు

హోళగుంద, జూలై 22, ప్రభాతవార్త :

నేటి బాలలు రేపటి పౌరులుగా తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయులతోనే సాధ్యమని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల కన్నడ పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం చేపట్టారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని దేశానికి గ్రామానికి మంచి విద్యార్థిని తీర్చి సమాజం లో ఉపయోగ పడే వ్యక్తి గా ఉపాధ్యాయులు మాలుచుతారన్నారు అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ లు బాగా విని మంచిగా చదువుకొని మంచి ఉత్తీర్ణతో పాసై గ్రామానికి పాఠశాలకి తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారుకోరారు. బదిలీ ఆయన ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి ముస జీలన్ సన్మానం చేశారు ఉపాధ్యాయులకు జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటేష్ శ్రీవాణి ధనుంజయ హరి విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ కొల్లాపూరమ్మ శ్రీ బంగారమ్మ అమ్మవారి కుంభోత్సవం

హోళగుంద, జూలై 22, ప్రభాతవార్త :

మండలం పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వెలసిన శ్రీ కొల్లాపూరమ్మ,శ్రీ బంగారమ్మల కుంభోత్సవ కార్యక్రమం మంగళవారం అశేష భక్తాదుల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు ఉదయం అమ్మవార్లకు గంగిపూజ తదితర విశిష్ట పూజలు నిర్వహించారు నిర్వహించారు.ఆలయ అర్చకులు భక్తులతో కలసి ప్రత్యేక పూజలు చేపట్టారు భక్తులు కుంభాలను ఆలయాలకు పూర్వ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవార్లకు అభిషేకాలు,మహామంగళ హారతి, నైవేద్యాలను సమర్పించారు.భక్తులు బీరప్ప డోళ్ల మెళ్లలతో ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించారు. గ్రామంలో భక్తులు పిండివంటలు చేసి ,నైవేద్యంగా సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని దేవుళ్లను ప్రార్థించారు ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని గ్రామస్తులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు,యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

భక్తుడు కానీవాడు జ్ఞాని కాలేడు

కొత్తపల్లి, జూలై 22, ప్రభాతవార్తః

భక్తిలేనిది జ్ఞానం కలుగనిది మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తి భక్తిభావనను అలవర్చుకోవాలని జ్ఞానానికి మించిన సంపదలో ఈ సృష్టిలో ఏదిలేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కరూ ్నలు జిల్లా శాఖ అధ్వర ్యంలో కొత్తపల్లి మండలం నందికుంట గ్రామంలోని శ్రీనందీశ్వరస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తి రాజదాస్, మద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ పైరెడ్డి, నిత్యలక్ష్మీ, నారాయణరెడ్డి, గ్రామపెద్దలు టి మధుసూధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, అర్చకులు బానాల లక్ష్మీనారాయణచార్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలి

: బీసీ రాజారెడ్డి

బనగానపల్లె రూరల్, జులై 22, ప్రభాతవార్త:

విద్యార్థిని,విద్యార్థులు ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈనెల 20వ తేదీ కడప పట్టణంలో జరిగిన నాలుగో సౌత్ ఇండియా కాంపిటీషన్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని,విద్యార్థులను బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కడపలో జరిగిన కరాటే సౌత్ ఇండియన్ కాంపిటీషన్లో బనగానపల్లె మండలం, పలుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు లక్ష్మీ ప్రియ, పద్మప్రియ, మైథిలి , భవిత , సిద్ధార్థ గౌడ్ , పల్లవి , మోహిత్ లు పాల్గొని తమ ప్రతిభను చాటి విజేతలుగా నిలిచారు. ఇద్దరు గోల్డ్ మెడల్, మరో ఇద్దరు రజత పతకాలు, మిగిలిన వారు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు కరాటే భాష, కరాటే మాస్టర్ చంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కరాటే విజేతలు బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డి విజేతలకు మెడల్స్ వేసి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థి దశలోని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక దృఢత్వం, మానసికంగా ఉల్లాసం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి బనగానపల్లెకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజేతలకు సూచించారు. విద్యార్థిని, విద్యార్థులను కరాటే లో ప్రోత్సహిస్తున్న మాస్టర్లను ప్రత్యేకంగా బీసీ రాజారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో చోటు,ఫిదా పాల్గొన్నారు.

బాధితా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ యువ నాయకులు

– మట్టి ఖర్చులకు సాయం అందజేసిన టీడీపీ నాయకులు

కౌతాళంయూరల్, జూలై22, ప్రభాతవార్త ;

మండలకేంద్రమైన కౌతాళంలోని ఉప్పరవీధికి చెందిన యూసుబ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు యూసుబ్ ఇంటికెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతిపట్ల సంతాపం తెలియజేశారు. మట్టి ఖర్చులకు సాయం అందించారు. యూసుబ్ మృతి బాధాకరమని వాపోయారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ గ్రామ సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు, కురువ వీరేష్, కాకమ్ రామాంజినేయులు, నభి, లింగేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

సస్యరక్షణతో నాణ్యమైన దిగుబడులు సాధించాలి

– పంట నమోదు తప్పనిసరి – ఏవో పవన్‌కుమార్

బండిఆత్మకూరు, జూలై, 22, ప్రభాతవార్తః

సస్యరక్షణ పద్ధతులు అవలంబించి సాగులోనాణ్యత విలువలతో కూడిన దిగుబడులు సాధించాలని బండిఆత్మకూరు వ్యవసాయ అధికారి పవన్ తెలిపారు. మంగళవారం పొలం పిలుసో ్తంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పార్నపల్లె రైతుసేవా కేంద్ర పరిధిలోని సాగుభూములను రైతులతోకలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విత్తశుద్ధి, భూసారం, దుక్కులు దున్నడం, ఎరువులు వేయడం వంటి అంశాల్లో సందేహాలుకలిగితే వ్యవసాయ అధికారులతో నివృత్తి చేసుకోవాలన్నారు. ఖరీఫ్ పంట సాగుచేసే రైతులు తప్పనిసరిగా పంట నమోదుచేయించుకోవాలని చేయించుకోని పక్షంలో ప్రకృతి విపత్తుల సమయంలో పంటనష్టం జరిగితే పరిహారం అందే అవకాశం ఉండదని తెలిపారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి పంటలు విక్రయించుకోవడానికి పంట నమోదు రైతాంగానికి ఉపయోపడుతుందనా ్నరు. కౌలు రైతులు కౌలు గుర్తింపుకార్డులు పొందేందుకు త్వరగ ధరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు రైతుసేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. భూసారాన్ని బట్టి ఎరువులు వినియోగం చేయాలన్నారు. పశువుల వ్యర్థాలు, సేంద్రీయ ఎరువులు వినియోగించి కాలుష్యం తగ్గించాలని రైతులను కోరారు. ఈసందర్భంగా వెటర్నరీ డాక్టర్ జ్యోష్న మాట్లాడుతూ పశువులకు వ్యాపించే లంపి స్కిన్ వ్యాధులకు టీకాలు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది పుష్పలత, రైతులు నాగేశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

గర్భణీలకు మొదటి మూడు నెలలు కీలకం

–వ్యాయమం, పౌష్టికాహారంతీసుకుంటే పిండం ఆరోగ్యకరంగా పెరుగుతుంది

వెలుగోడు, జూలై22, ప్రభాతవార్త :

గర్భం తాలించిన ప్రతి మహిళకు మొదటి మూడు నెలలు ఎంతో కీలకమి ప్రముఖ క్లినికల్ సైకాలిస్ట్ వృశాలి అన్నారు. మంగళవారం అర్యజనని స్వామి వివేకానంద భావాల స్ఫూర్తితో వెలుగోడు డెవలప్మెంట్ సొసైటీ అధ్వర ్యంలోపట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యందు గర్భణీ స్త్రీలకు సహజ మరియు శిశు జననం కోసం పాటించవలసిన అరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ క్లినికల్ సైకాలిస్ట్ వృశాలి, యోగా నిపుణులు మాధవి, విషయ నిపుణులు నిహారిక, ఐసీడీఎస్ సీపీడీఓ పాల్గొని స్త్రీలు గర్భం దాల్చిన నుంచి ప్రసవం జరిగే వరకు ఏవిధంగా అరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాయం చేయాలి, ఎటువంటి పనులు చేయాలి, వారి మానసిక ఒత్తిడి ఏవిధంగా అధిగమించాలి పలు వాటి గురించి వివరిస్తూ సలహాలు, సూచనలు అందించడం జరిగింది. గర్భణీలు ముఖ్యం ఎటువంటి అహారం తీసుకుంటే పిండం అరోగ్యకరంగా పెరుగుతుంది తదితర అంశాల గురించి క్లుప్తంగా హాజరైన సుమారు 150మంది గర్భణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రా రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, రాఘవయ్య, సుధాకర్‌రెడ్డి, అశావర్కర్స్‌లు, తదతరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహ కలిగి ఉండాలి

చాగలమర్రి, జూలై 22, ప్రభాతవార్తః

ప్రతిఒక్కరు చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మండల ప్రాథమిక పాఠశాలలో శక్తి టీమ్

మట్టి విగ్రహాలకు జై కొట్టిన బనగానపల్లె

: ప్రజలుఅత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఉత్సవాలు నిర్వహించాలి టంగుటూరి శీనయ్య

బనగానపల్లె రూరల్, జూలై 22, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో భాగంగా హిందూ బంధువులు,పట్టణ కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమిష్టిగా కలిసి మండపాలలో మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి,ప్రతిష్టించుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ మేరకు బనగానపల్లె పట్టణ ప్రజలు,భక్తులు మట్టి విగ్రహాలకు జేజేలు కొట్టారు. పట్టణంలోని స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం నందు గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,అందులో భాగంగానే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ముందు నుండి కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగిందని, ఈ మేరకు ఇండ్లలోని పూజలు చేసుకోవడానికి గణేష్ విగ్రహాలను (మట్టితో తయారుచేసిన చిన్న విగ్రహాలు) రాష్ట్ర రోడ్లు, భవనాలు, మోలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరా రెడ్డి తమ సొంత నిధులతో విగ్రహాలను పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. నిమజ్జనం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా చెక్కభజనలు కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని వారు చెప్పారు. ఆగస్టు 27 విగ్రహ ప్రతిష్టమల్లారెడ్డిఆగస్టు 27వ తేదీన మండపాలనందు గణేష్ మట్టి విగ్రహాలు ప్రతిష్టించుకోవాలని, ఐదు రోజుల పూజ అనంతరం ఆగస్టు 31 వ తేదీన పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, పట్టణ గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి పేర్కొన్నారు. ఏదైనా సమస్యలుంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారం ఎంతగానో ఉందని, ఈ సంవత్సరం కూడా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో గణేష్ ఉత్సవ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు, భక్తులు సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిచర్ నాగ రాజు,కోడి నాగేష్, గులాంనబీపేట రఘు, కూరగాయల శేఖర్, బాలుడు, భరతుడు, వంకదార ప్రసాద్, సాయిరాం, గుండా మురళి, గౌండ సుబ్బయ్య, గడ్డం నాగమణి, ఎం. ఈశ్వర ప్రసాద్, జి.నాగశేషపాణి, కే.రామసుబ్బారెడ్డి, ఏ.శంతనుడు, జి.వి.కృష్ణ, ఆయిల్ రమణ కుమారుడు సూర్య, కృష్ణరాజు, టీచర్ ప్రతాప్, మనోహర్, బింగిమల సుబ్రహ్మణ్యం, ఆర్కియాలజీ శీను, కృష్ణ, పాల్గొన్నారు.

స్వచ్ఛాగ్రామ ఏర్పాటు ప్రతి ఒకరి భాధ్యత - ఎంపీడీఓ

వెలుగోడు, జూలై22, ప్రభాతవార్త :

గ్రామంలో పారిశుధ్యాని తావించకుండా స్వచ్ఛాగ్రామ బాటలో పయణించడం భాధ్యత ప్రతి ఒక్కరిదని ఎంపీడీఓ మధుసూధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మోతుకూరు గ్రామంలోని పారిశుద్ధ్య పనులను ఈఓఆర్డీ మురారితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పారిశుద్ధ్యంపై ఏ చిన్న సమస్యల వచ్చిన గ్రామ కార్యదర్శి స్వాతి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే బంగారు కుటుంబాలకు సంబందించిన నీడ అసెస్మెంట్ సర్వేలో భాగంగా మోతుకూరు, వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాలను నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి సచివాలయ సిబ్బంది పలు సూచనలు, సలహాలు ఇస్తూ సకాలం సర్వే పూర్తి చేయాలన్నారు.

టిడిపి తోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు

: రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు

చిప్పగిరి, జూలై, 22, ప్రభాతవార్త :

టిడిపి పార్టీతోనే పేద ప్రజలు అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ జెడ్పిటిసి ల సంఘం జిల్లా అధ్యక్షుడు, కర్నూలు పరిశీలకులు ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు, ప్రస్తుత ఎంపీటీసీ ఎల్లంకి రజిని పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కుందన గుర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం , మండల కన్వీనర్ లాయర్ షేక్షావల్లి, ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు హాజరై ప్రతి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. వృద్ధులకు 4000 రూపాయల పింఛను, వికలాంగులకు 6000 పించను, సబ్సిడీ ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇలాంటి అభివృద్ధి పనులన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు. దీంతో ప్రభుత్వం చేపట్టిన తొలి సంవత్సరంలో సుపరిపాలన ఈ విధంగా ఉందని ప్రజలకు తెలియ జేయడానికి కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముందుగా రాష్ట్ర ఆర్టీసీ రీజనల్ చైర్మన్, ఆలూరు పరిశీలకులు పూల నాగరాజును, మాజీ జెడ్పిటిసి ల సంఘం అధ్యక్షుడు మీనాక్షి నాయుడు ను, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎలంకి రజిని, వైస్ ఎంపీపీ బెల్లోన వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్ భీమిలింగప్పను, మాజీ ఎంపీపీ సన్నప్పను, తదితర టిడిపి నాయకులను సర్పంచ్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికే, శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. బిజెపి నాయకులు, తిమ్మప్ప, జనసేన నాయకులు చిరంజీవి,బంటనహళ్ సర్పంచ్ సురేష్, సంఘాల భాస్కర్, మిరపకాయల చంద్ర, నీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మాజీ ఎంపిటిసి నరసింహులు, జనార్దన్ స్వామి, బోగేస్వమే, కొండ నెట్టప్ప, హేమాంజనేయులు, రామదుర్గం మాధవులు, కుందన గుర్తి సీనా, కుందన గుర్తి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

25న స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ

- ఏర్పాట్లు పూర్తి చేసిన అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా

- స్వర్ణామృత మందును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

ఆదోనిలీగల్, జూలై22, ప్రభాతవార్త;

ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 25వ తేదీన(శుక్రవారం) ఉదయం 7 గంటల నుంచి దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ చేతులమీదుగా 14వ విడత స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ చేస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మంగళవారం తెలిపారు. ఆరు నెలల నుంచి 16 యేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఈ మందును అందిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా స్వర్ణామృతం మందును తీసుకునే వారు 9849478178 నంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బ్యాంకులకు డిపాజిట్‌దారులే దేవుళ్లు : చైర్మన్

కోవెలకుంట్ల, జూలై 22,ప్రభాతవార్త :

కమర్శయల్ బ్యాంకులు డిపాజిట్‌దారులే దేవుల్లని కోవెలకుంట్ల కోఅపరుటివ్ బ్యాంకు చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు అన్నారు.మంగళవారము బ్యాంకు 58వ సహాసభ స్థానిక శ్రీవాసవీ కళ్యాణ మండపములోసిఈఓ కృష్ణమూర్తి అద్యక్షతను నిర్వహించారు. అలాగే బ్యాంకు వ్యవస్థపకులు సముద్రాల నారాయణశెట్టి(భీమయ్య) వ వర్ధంతి సందర్భముగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు. అనంతరము ఏర్పాటు చేసిన సమావేషములో చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకులకు డిపాజిట్‌దారులు దేవుళ్లతో సమానమని చెప్పారు.కోవెలకుంట్ల కోఅపరెటివ్ బ్యాంకులో 250కోట్లతో బిజినేస్‌తో ఈబ్యాంకు ప్రస్తుతము మందుకు సాగుతుందన్నారు.అలాగే ఇక్కడ పని చేస్తున్న మా సిబ్బంది మీకు ఎల్లప్పుడు మెరుగైన సేవలు అందిస్తారని చెప్పారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీరేటు ఈ బ్యాంకు కల్పి స్తుందని డిజిటల్ సేవలు అన్ని ప్రభుత్వం రంగ బ్యాంకులకు ధీటుగా బ్యాంకులో ఉంటాయని చెప్పారు వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవ్పని చెప్పారు. సిఈఓ మాట్లాడుతూ కోఅపరెట్యు బ్యాంకు పరిదిలో 4 బ్రాంచీలు ఉన్నాయని వాటిని యొక్క లావాదేవీలు మరియు పోన్ పే,గూగుల్‌పే, మొబయిల్ బ్యాంకింగ్ సౌకర్యాలు కలిగి ఉన్నాయని అయన చెప్పారు.

ఏపి మోడల్‌స్కూల్ హస్టల్ విద్యార్థినీలకు దుప్పట్లు అందత

పగిడ్యాల, జూలై 22, ప్రభాతవార్త :

నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు పగిడ్యాల ఎంఈఓ -1 పి.సుభాన్ చేత ఉచితంగా పంపిణ దుప్పట్లను పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్ హస్టల్‌లోని 25 మంది విద్యార్థినీలకు ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అందజేశారు. మంగళవారం ముందుగా మధ్యాహ్నం పరిశీలించారు. విద్యార్థినీలకు భోజన వసతిపై ఎంపిడిఓ సుమిత్రమ్మ, ఎంఈఓ సుభాన్ విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజన వసతి కల్పిస్తున్నారా లేదా అని విద్యార్థినీలను ప్రశ్నించగా మెనూ ప్రకారంపెటుతున్నారనీ సమాధానం చెప్పడంతో వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినీలకు దుప్పట్లను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ మాట్లాడుతూ తాను కూడాను హస్టల్‌లో చదువుకుని ఈరోజు ఎంపిడిఓ స్థాయికి వచ్చానన్నారు. మీరు కూడా బాగా చదువుకుని ఉన్నతస్థాయి రావాలనీ, తల్లిద ండ్రలకు కలల నిజంచేసి మోడల్‌స్కూల్‌కు మంచి పేరుతేవాలనీ అన్నారు. ఎంఈఓ -1 సుభాన్ మాట్లాడుతూ ఎపి మోడల్‌స్కూల్ హస్టల్ పేదవిద్యార్థినీలు వుంటారనీ కావున వారిని దృష్టిలోవుంచుకుని నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు ఉచితంగా అందజేయమనీ తమచేత పంపడం జరిగిందన్నారు. మానవతా భృక్పదంతో దుప్పట్లను పంపిణ తహశీల్దార్‌కు మీతరుపున అభినందనలు తెలుపుతున్నానన్నారు. విద్యార్థినీ దశలో మీలాగే ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ హస్టల్‌లో చదువుకుని అంచలంచలుగా ఎదిగారానీ, ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశంవుందనీ కావున మీరుకూడా బాగా చదువుకుని ఉన్నత విద్యావంతురాలుగా రాణించాలన్నారు. విద్యార్థినీలకు చదువకుకుంటే మంచి అవకాశాలు ఉన్నాయనీ సమయాన్ని వృదాచేయకుండా చదువుపైన దృష్టి సారించి అనుకున్న లక్ష్యం సాధించాలన్నారు. మీకు ఏమైనా కావలసివుంటే అందజేసేందుకు తమ సహాయ సకారాలు అందిస్తామనీ ఎంఈఓ-1 సుభాన్ తెలిపారు. ఉచితంగా దుప్పట్లను తమ కోసం పంపిణ నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులుకు విద్యారినీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్‌సూ ్కల్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, ఎంఈఓ -2,మురళీమోహన్‌రెడ్డి, జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి - డివైఎఫ్ఐ

కర్నూలు విద్య, జూలై, 22, ప్రభాతవార్తః

అర్హులైన ప్రతిఒక్కరికి వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లాలు డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ కొత్తపెన్షన్ల మంజూరు కోసం వేలాది మంది అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎదురుచుస్తున్నారన్నారు. అనేక మంది భర్తను కోల్పోయిన వితంతువులు ఏ ఆధారాలు లేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని ఆశతో ఉన్నారన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని 50 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి పెన్షన్లు అందిస్తామిన ప్రభుత్వం హామి ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన హామిని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైనవారందరిని కలుపుకొని పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రకాష్, డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్, గోవర్ధన్, సాయి, కిరణ్, రఫీ పాల్గొన్నారు.

ప్రైవేట్ కంపెనీల మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు

- అధికారుల సమక్షంలో రాతపూర్వకమైన ఒప్పందం చేసుకోండి

రుద్రవరం, జూలై 22, ప్రభాతవార్తః

రైతులు ప్రైవేట్ పొగాకు కంపెనీల మాటలు నమ్మి మళ్లిమోసపోవద్దని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పొగాకు కంపెనీలు ధన దాహంతో అగ్రిమెంటు పేరుతో క్వింటాకు రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకు చెల్లించి తామే రైతులు పండించిన మొత్తం పొగాకును కొనుగోలు చేస్తామని హామి ఇచ్చి మాటతప్పడం వల్ల గత సంవత్సరం ఖరీఫ్‌లో పొగాకు నాటిన రైతులందరు తీవ్రంగా నష్టపోతున్నారు. నేటికి పండించిన మొత్తం పొగాకు అమ్ముడు పోక ధర రూ.18 వేల నుంచి రూ.2500లకు పడిపోవడంతో ప్రభుత్వం కొనుగోలు ఏర్పాటు చేయకపోవడంతో ఇష్టారాజ్యంగా ప్రైవేట్ కంపెనీలు రైతాంగాన్ని దోపిడిచేస్తున్నాయన్నారు. ఈనేపథ ంలో మళ్లీ 2025 ఖరీఫ్ సీజన్‌లో పొగాకు నాటించడానికి నారుమళ్లు తయారుచేసి కొన్ని కంపెనీల మధ్యదళారులు గ్రామాల్లో మళ్లి రైతుల వద్దకు పొగాకు నాటమని తిరుగుతున్నారన్నారు. వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశామన్నారు. ప్రస్తుతం నారు అమ్ముకొని సంపాదించడం కోసం మాయమాటలు చెప్పి మేమే పొగాకు కొనుగోలు చేస్తామని ఐడిలు క్రియేట్ చేసి పంట వచ్చిన తరువాత మేం ఇన్ని ఎకరాలు నాటుకోమని చెప్పలేదని బుకాయిస్తారన్నారు. కొనుగోలు సమయానికి అందుబాటులో లేకుండా పారిపోయే కేటుగాళ్లు జిల్లాలో వివిధ రకాల కంపెనీల పేర్లు చెప్పుకొని రైతుల వద్దకు తిరుగుతున్నారన్నారు. వీరి పట్ల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని మీ వద్దకు వచ్చి అన్ని కంపెనీలతో ప్రభుత్వ అధికారుల సమక్షంలో రాతపూర్వకమైన అగ్రిమెంట్ చేసుకోవాలని అగ్రిమెంట్‌లో తప్పనిసరిగా కంపెనీ యాజమాన్యం వారి సంతకాలు, అడ్రస్, రేటు, క్వాలిటి కొనుగోలు సమయం లాంటి వివరాలు పొందుపరిచేలా చూసుకోవాలని ఇలాంటివన్ని ఖచ్చితమైన రాతపూర్వకంగా రాసి ఇస్తే రైతులు మోసపోకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని రైతులందరు మీ వద్దకు వచ్చే అన్నిరకాల ప్రైవేట్‌కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సబంధిత మండల వ్యవసాయ అధికారుల సూచనలు కూడ తీసుకోవాలని రైతులను కోరుతున్నామన్నారు.

సొసైటీ స్థలంపై విచారణ

- విచారణ చేపట్టిన ఆదోని జూనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

మంత్రాలయం, జూలై22, ప్రభాతవార్త;

మండలంలోని మాలపల్లి గ్రామంలో ఉన్న కల్లుదేవకుంట సొసైటీ స్థలంపై అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. ఆదోని జూనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ విచారణ జరిగింది. సొసైటీకి స్థలం ఇచ్చిన దాత సత్యనారాయణరెడ్డి విచారణ చేశారు. గ్రామంలోని సర్వేనంబర్ 117ఏలో ఉన్న 5 సెంట్ల స్థలాన్ని 6 మే 1998 సంవత్సరంలో సొసైటీ గోడౌన్ నిర్మాణానికి ఇచ్చారు. అయితే గోడౌన్ నిర్మించకపోవడంతో ఆ స్థలంలో నిరుపేదలు ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నట్లు తమకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈ స్థలం బదులుగా మరో ఐదు సెంట్ల స్థలాన్ని సొసైటీకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు సత్యనారాయణరెడ్డి చెప్పినట్లు పేర్కొన్నారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. వీరి వెంట సొసైటీ ఇన్‌చార్జి, సీఈఓ వెంకటేష్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- తహసీల్దార్‌లక్ష్మినారాయణ

హాలహర్వి, జూలై22, ప్రభాతవార్త ;

వీఆర్వోలు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వీఆర్వోలు వివాదాస్పద భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లోని రైతుల నుంచి నీటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే చౌక దుకాణణల ద్వారా కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీటీ బ్రహ్మయ్య, ఆర్ఐ చంద్రశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

పీ-4 తోనే పేదరిక నిర్మూలన

చాగలమర్రి, జూలై 22, ప్రభాతవార్తః

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ-4 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం స్వీకారం చుట్టిందని ప్రత్యేక అధికారి ఎంఈఓ న్యాయాంతుల్లాపేర్కొన్నారు.మంగళవారం మండలంలోని మల్లే వేముల సచివాలయ ఆవరణలో సర్పంచ్ ఈదుల సరోజమ్మ అధ్యక్షతన పీ-4 గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అణగారిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేశామన్నారు. ఈబంగారు కుటుంబాలకు మార్గదర్శకులను కూడ ఎంపిక చేయడం జరిగిం దన్నారు. వీరి ద్వారా బంగారు కుటుంబ సభ్యులకు జీవనోపాధి, ఆర్థిక చేయూత అందించి ఆ కుటుంబా లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ పరిధిలోని మల్లేవేముల, గొట్లూరు, గ్రామ పంచాయితీలో నాలుగు కుటుంబాలను పీ-4 సర్వే ద్వారా బంగారు కుటుంబాలకు ఎంపీక చేయడం జరిగింద న్నారు. వీరిని మార్గదర్శకుల ద్వారా అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. పంచాయితీ కార్యదర్శి నాగార్జున టిడిపి నాయులు ఈదుల ప్రతాప్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధిలో ఎరువుల షాపుల డీలర్లు భాగస్వాములే

-ఏడీఏ, ఏవోలకు ఘన సన్మానం

పాములపాడు రూరల్, జూలై 22, ప్రభాతవార్తః

రైతులు అభివృద్ధి చేందేందుకు వ్యవసాయశాఖ అధికారులు, ఎరువులు, విత్తనాల షాపుల డీలర్లు కో ఆర్డినేషన్‌తో పనిచేసినప్పుడు రైతులు అధిక దిగుబడులు సాధించి అభివృద్ధి చెందుతారని నంద్యాల ఏడిఏ ఆంజనేయ, నందికోట్కూరు ఏవో ఫణిశ్వర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం వ్యవసాయశాఖ కార్యాలయం నందు ఇదివరకు ఆత్మకూరు ఏడిఏగా పనిచేసిన ఆంజనేయ పాములపాడు ఏవోగా పనిచేసి బదిలీ అయిన ఫణిశ్వర్‌రెడ్డిలకు పాములపాడు ఏవో మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీలర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు రామస్వామి, స్వామిరెడి ్డ, మధుసూధన్‌రావు, చంద్రశేఖర్‌గౌడ్, నవీన్ వివిధ గ్రామాల డీలర్లు,ఏడిఏ ఆంజజేయ,ఏవో ఫిణిశ్వర్‌రెడ్డిలకు ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా ఆంజనేయ మాట్లాడుతూ పాములపాడు మండలంలో డీలర్లు విలువలతోకూడిన వ్యాపారం చేస్తారన్నారు. రైతులకు సేవాధృక్పదంతో మందులను అమ్మడం జరుగుతుందన్నారు. రైతులకు నిత్యం సలహాలు, సూచనలు ఇచ్చేవిధంగా ఉండాలన్నారు. రైతన్నబాగుంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, డీలర్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్

నందవరం, జూలై, 22, ప్రభాతవార్తః

మండల పరిధిలోని ముగతి గ్రామ సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి సతీమణి వారంరోజుల క్రితం మరణించిన సంగతి విధితమే. మంగళవారం టి చామలగూడూరు గ్రామానికి ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కె పార్థసారథిరెడ్డి, ముగతి గ్రామ టిడిపి నాయకులు వీరారెడ్డి, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట అదెన్న, సోమలగూడూరు కమలనాబరెడ్డిలు ముగతిగ్రామానికి వెళ్లి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డిని పరామర్శించారు. భార్య మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. మనోధైర్యంగా ఉంటూ ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు. గొల్ల ఆనందమ్మ మృతిపట్ల టిడిపి నాయకులు విచారం వ్యక్తంచేస్తు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ పర్యటనను జయప్రదం చేయండి

పత్తికొండ, జూలై 22, ప్రభాతవార్త :

ఈ నెల 29న బీజేపి రాష్ట్ర అధ్యక్షుడుగా పదవి భాధ్యతలు చేపట్టిన పీవీఎన్ మాదవ్ మొదటి సారిగా కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా విజయవంతం చేయాలని బీజేపి నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో బీజేపి మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు మాట్లాడుతు దేశ ప్రదాన మంత్రిగా 11 ఏళ్ళ సుపరిపాలనై అలాగే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కార్యకర్తలందరు సమిష్టిగా సమావేశం ద్వారా పార్టీ లక్ష్యాలను ప్రజలల్లోకి తీసుకెల్లే దిశగా సన్నద్దం కావాలని పార్టీ అధ్యక్షుడి జిల్లా పర్యటన విజయవంత చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్‌పునా మల్లికార్జున, జిల్లా కార్యదర్శి హోసూరు బ్రహ్మయ్య, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు రామాంజనేయులు,దేవకుంట రామాంజి పాల్గొన్నారు.

మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

తుగ్గలి,జూలై 22,ప్రభాతవార్త:

తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని టిడిపి కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు తలలారి ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తతుగ్గలిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చ

మహిళ భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

: పోక్సో చట్టాలపై అవగాహణ తప్పని సరి

: మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించాం : మహిళా కమీషన్ చైర్ పర్సన్

నంద్యాల, జూలై,22,ప్రభాతవార్తప్రతినిధి

మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడము జరిగిందని వాటి పట్ల మహిళలు అవగాహణ కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటిశైలజ అన్నారు.సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలుల్లో జిల్లా కలెక్టరు రాజకుమారి అద్వర్యంలో మహిళా శిశుసంక్షేమం వైద్యాఆరోగ్య జిఎస్టబ్యుఎస్ అనుసందా శాఖ అదికారులతు సిబబ్బంది కళావాల అమ్మాయిలతో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజఅద్యక్షతన మహిళలు మహిలా సాదికారత అంశాలపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈసందర్భముగా అయా అంశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం మరియు మహిళా కమీషన్ ప్రాదాన్యతలు తీసుకుంటున్న చ్యలు తదితరాలపై అవగాహణ కల్పించారు. ఈసందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ మహిళా కమీషన్ బాద్యతలో బాగంగా మహిళా భద్రతాపై అవగాహణ కల్పించడము జరుగుతుంద న్నారు. కేవలము ఏదైనా ఒక ఘటనజరిగినప్పుదే కాకుండా వాటినిపూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవడము జరుతుందన్నారు. అందు కురాంధ్ర ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలు కూడా చేపట్టడము జరుగుతోందని వాటితో పాటు రాష్ట్ర మమిళా కమీషన్ కూడా అనేక కార్యక్రమాలు చేటపడ్డము జరుతుందన్నారు. అందులో బాగంగా రాయలసీమ జిల్లాలో విద్యార్థినిలకు మహిళా భద్రతా సాదికారితపై అవగామణ కల్పించడము జరుగు తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మహిళా కమీషన్ కు కళాశాల యువతలు మైనరు బాలికలు బాదింపపడటము మానశిక శారీరక హింస ఇతరప్రలోబాలకు లోనవ్వడు పట్ల వస్తున్న పిర్యాదుల పట్ల క్షేత్ర స్థాయిలో పర్యటించి అవగాహణ కలిగించేలా చర్యలుతీసుకోవడము జరుగుతుంద న్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ గా బాద్యతలు తీసుకున్నప్పటి నుండి ఇతర జిల్లాలతోపోలిస్తే నంద్యాల జిల్లాకు సందించిన కేవలము రెండు దరఖాస్తులు మాత్రమే రావడము జరిగిందన్నారు. అందులో వెలుగోడులో మైనరు బాలికపై జరిగిన సంఘటన కమీషన్ సుమోటోగా తీసుకుని విచారించడము జరుగుతోందన్నారు. దే విదముగా మైనరు బాలికలపై ఎటువంటి అసాంఘికకార్యక్రమాలకు తలపెడితే అందుకు పోక్సో శిక్షలు త్వరితగతిన అమలు చేయడము ద్వారా ఇంకోకరు ఈ తరమాపనులు చేసే అస్కారము ఉండదన్నారు. రాష్ట్రంప్రభుత్వం మహిళ కోసం వన్‌స్టాప్ సెంటర్సు శక్తిటీమ్‌తో సంరక్షణ చేయడము జరుగుతోందన్నారు. విద్యార్థినిలసంరక్షణ కోసం సైబర్ నేరాలపై అవగామణ కల్పించడము వల్ల వాటిని సరైనరీతిలోఎదుర్కొనే అవకాశము ఉంటుందన్నారు. ముఖ్యంగా కళాశాలలు మహిళ పని ప్రదేశాల్లో వారిపై ఎటువంటిఅవాంచనీయసంఘటన జరుగిన వాటి నివారణ కోసంసుమారు96అంతర్గత కమిటి ఏర్పడము జరిగిందన్నారు.అదేవిదముగా స్రీ శిశేసంక్షమ శాఖ అద్వర్యంలో నిర్వహించే వన్‌స్టాప్ సెంటరుద్వారామహిళలపై జరిగే దురాగతాలు తగ్గుముఖం పట్టడము జరిగిందన్నారు. ఈసమావేషము కలెక్టరు రాజకుమారి, జిల్లాఅదనపు యస్‌పి జావలి, ప్రసంగించారు.

అవినీతికి అడ్డాగా ఆ కార్యాలయం..!?

నంద్యాల,జూలై 22,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లా కేంద్రము అయినప్పటి నుండి అక్కడ ఏ కార్యాలయముకు వెల్లినా తమజేబులు ఖాళీ అవుతున్నాయనే వాదన మెండుగా వినిపిస్తున్నాయి. గతంలో ఏ శాఖలోనైనా అదికారి ఇక్కడ పని చేయాలన్నా, పోస్టింగుకు ఎలాంటి రునుము సమర్పించుకునేవారు కాదు కూటమి ప్రభుత్వం ఏర్నాట్టు అయినప్పటి నుండి చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ అమ్యామ్యా సమర్పించుకుని ఇక్కడకు ఇచ్చిన వారే అలాంటపుడు వారు పెట్టిన పెట్టుబడి ప్రజలనుండి రాబట్టుకోక తప్పదనే వాదనలు మెండుగా వినివస్తోంది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన రిజిష్టారు కార్యాలయంకు వెళ్లితే మా జేబులు ఖాళీ అవుతున్నాయని జనము అంటున్నారు. ఈకార్యాలయం అవినీతి అడ్డాగా మారిందనే అరోపనలు వినస్తోన్నాయి. ఇక్కడ ప్రతి పని ఒక రేటు పెట్టారటా? ఇక్కడ అడుగడుగునా లంచము లంచయే అనే మాటు వినస్తోంది.అందుకు అకార్యక్రమంలోకి వెల్లాలంటే జనము భయందోళన చెందుతున్నారాటా? ఇక్కడ ఏపని జరుగాలన్నా లంచము ఇచ్చుకోవాల్సిందే అనే మాటలు వినస్తోన్నాయి. డబ్బులు ఇవ్వకుంటే అక్కడు చిన్న ఫైలుకూడా ముందుకు వదలనే వాదనలు ఉన్నాయి.ఎవరైన స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు కోసం వెల్లితే ప్రభుత్వం రుసము కాకా అక్కడ కార్యాలయానికి ప్రత్యేకంగారూ 2000నుండి రూ 3000వరకు సమర్పించుకోవాల్సిందే అనే వాదనలు వినస్తోన్నాయి .కార్యాం రుసము లేకుండా ప్రభుత్వం నిబందనలు ప్రకారము అన్ని పత్రాలు పెట్టినప్పటికి అ ఫైలు రిజక్టు చేస్తున్నారే అరోపనపలు ఉన్నాయి.అంచడము ఇవ్వడము నేరం ఇవ్వకుంటే మా పనులు ఎలా జరుగుతాయనే అంటు బాదితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.లంచము ఇవ్వక పోతు ఏదో ఒక కుంటి సాకుచెప్పి అప్లికేషన్‌ను రిజక్టు చేస్తున్నారనే వాపోతున్నారు.ఇదే కార్యాలయంలో గత రెండు సంవత్సరాల క్రితము రూ 10000 అంచము తీసుకుంటు ఓ సినియర్ అసిస్టెంటును ఏసిబి అదికారులు పట్టుకున్న విషయం విదితమే అయిన కూడా ఇక్కడ లంచము అనే మాటకు స్వప్తి మాత్రము కనుచూపు మేరలో కనిపించడము లేదనే వాదనలున్నాయి.ఈవిషయాలపై సోమవారము గ్రీవెన్సులో ఒక బాదితుడు కలెక్టరుకు పిర్యాదు కూడా చేశారు. అసలు దీనికి అంతటికి ప్రదాన కారణము ఒక్క అనేఅంటే వీరు ఇక్కడ చేరే సమయంలో నాయకులకు నజరానా సమర్పించుకుంటున్నారు.దీనితో వారు జనాన్ని పీడించి వసూలు చేస్తున్నారు.అ శాఖ అశాఖ అనే తేడి లేకుండా అన్ని శాఖలో ఈ లంచాలే కొనసాగుతునే అరోపనలు ఉన్నాయి.ఎందు కంటే ఈశాఖ బయట పడుతుందోంది మిగతా శాఖల్లో గుట్టు చపుడు కాకుండా వారికి రావల్సిన లంచాలన్ని వారు రాబట్టుకుంటు గుట్టుగా పనులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద కూటిమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ఈ లంచము అనే మాటలు విచ్చలవిడిగా సాగుతున్నాయను అరోపనలు ఉన్నాయి.మరి ఈ పదాలకు ఎవరు ఎక్కడ అంతము వేస్తారో వేచి చూడాలి మరీ?

దుర్గా భోగేశ్వరుడిని దర్శించుకున్న దేవదాయశాఖ మంత్రి ఆనం

– పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు

గడివేముల, జూలై22, ప్రభాతవార్త;

మండలంలో దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా సమేత భోగేశ్వరుడిని మంగళవారంనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలు దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఎల్.రామానుజన్, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ అతిథి మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గా సమేత భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదాయశాఖ మంత్రి, ఎమ్మెల్యేలు ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. అనంతరం ఆయ పరిసరాలను మంత్రి పరిశీలించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది రమణ, మండలస్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ వర్కర్స్ జీతాలు పెంచిన ప్రభుత్వం.

: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి.

ఆదోని జులై 22 ప్రభాతవార్త :

ఎన్నో దశాబ్దాల నుంచి జీతాలు పెరగక ఎదురుచూస్తున్న మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్ల జీతాలు కూటమి ప్రభుత్వం వచ్చాక పెంచడం జరిగిందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి అన్నారు. మంగళవారంస్థానిక ఎమ్మెల్యే క్యాంపస్ లో ఆదోని మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎమ్మెల్యేని కలిసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిలో 100 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 13000 మంది ఈ విభాగంలో పనిచేస్తున్నారని ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తున్నప్పటికీ పనికి తగ్గ వేతనం అందకపోవడంతో గతంలో సమ్మె చేసినపుడు వారికి అండగా ఉంటూ వారు ఇచ్చిన వినతి పత్రాలను, వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు, స్పందించిన కూటమి ప్రభుత్వం వారి కష్టాలను అర్థం చేసుకొని ఈరోజు గ్రేడ్ 1, గ్రేడ్ 2,గ్రేడ్ 3 విభాగాల వారికి జీతం పెంచడంతో ఉద్యోగస్తులందరూ పండగ చేసుకుంటున్నారని గత ప్రభుత్వాలతో పోలిస్తే ఇది మంచి ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నామని తెలిపారు.

ఫర్టిలైజర్స్ దుకాణాలపై తనిఖీలు..!

: గోప్యంగా ఉంచడంపై అనుమానాలు

ప్యాపిలి జూలై 22 ప్రభాతవార్త:

పట్టణంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలపై వ్యవసాయశాఖ జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా అధికారులు చేసిన తనిఖీల సమాచారాన్ని వ్యవసాయ మండల అధికారి ఏవో గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్యాపిలి పట్టణంలో ఈనెల 17న వ్యవసాయ జిల్లా అధికారులు అకస్మాత్తుగా తనిఖీల్లో నిర్వహించారు. ఒక సౌజన్య ఫర్టిలైజర్ దుకాణం లో సరైన బిల్లు లేకపోవడం వలన రూ 3,19,200ల విలువ చేసే 240 బ్యాగుల ఈఫ్ కో, డిఏపి ఎరువులను సీజ్ చేసినట్లు సమాచారం. సీజ్ చేసిన వాటికి బిల్లులను 20 రోజులలో చూపాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.. ఫర్టిలైజర్ షాపులలో సంబంధిత అధికారులు తనిఖీలు చేయడం లేదు.నాణ్యత లేని కల్తీ మందుల విక్రయాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో నాణ్యతలేని మందులు, విత్తనాల అమ్మకాల వల్ల రైతులు పంటలు వేసి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు వ్యవసాయ అధికారి నామమాత్రం తనిఖీలు నిర్వహిస్తున్నారని, నాణ్యత లేని మందులను గుర్తించడం లేదని ఫర్టిలైజర్ దుకాణాలు ఆడిందే ఆట..పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు. నాసిరకమైన మందుల విక్రయాల వల్ల పంటలు చేతికి రాక అప్పులు పాలై రైతుల ఆత్మహత్యలకు దారితీసున్నాయి.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులను అందించాలని ప్రజలు కోరారు...

చంద్రబాబు పాలన అంతా మోసపూరితమే : మాజీ ఎమ్మెల్యే గంగుల

చాగలమర్రి, జూలై, 22, ప్రభాతవార్తః

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చకుండా చంద్రబాబు పాలన అంతా మోసపూరితంగా జరిగిందని ప్రజలను నమ్మించి మోసం చేయడం ఆయన నైజనం అని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెలే్య గంగుల బిజేంద్రారెడ్డి విమర్శించారు.మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో బాబు షూ్యరిటి మోసం గ్యారెంటి కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన నాటి నుండి నేటి ప్రజలను మోసం చేస్తున్న కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. గత ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల ముందుకు తెచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎనో్న సంక్షేమపథకాలు అందించి గడప గడపకు వైసీపీ కార్యక్రమం పెట్టడం జరిగిందన్నారు. గడప గడపలో మేం ఇచ్చిన హామిలను నేరవేర్చడం జరిగిందన్నారు. అప్పట్లో చంద్రబాబు సూపర్‌సిక్స్ అనే పథకాలు ప్రజల ముందుకు తెచ్చారన్నారు. వైసీపీ రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడి, క్రాఫ్ ఇన్సురెన్స్, రైతులకు పావుల వడ్డీ ప్రజలకు అందేది అన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారని సంవత్సరం పూర్తి అయిన ఏ ఒక్క పథకం అమలుచేయలేకపోయారన్నారు. ఆళ్లగడ్డలో స్థానిక ఎమ్మెల్యే ట్యాక్స్‌లను వసూలు చేస్తు ప్రజలను దగా చేస్తున్నారన్నారు. ప్రతిమండలంలో నాలుగు నాలుగు కార్యక్రమాలకుహాజరవుతానన్నారు. ప్రతికార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేసి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తు రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ మండల అధ్యక్షుడు వీరభద్రుడు, అన్నపురెడ్డి జగదీష్‌రెడ్డి, జిల్లా బేస్‌బాల్ అధ్యక్షుడు మహమ్మద్ షబ్బీర్, రాం గురివిరెడ్డి, ఎంపిటిసి పత్తి నారాయణ, మల్లిఖార్జునరెడ్డి,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ, ఖాదర్ బాష, పెద్దరాముడు, దస్తగిరి, లక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, మండల యువజన అధ్యక్షులు పెయింటర్ రఫీ, సర్పంచ్‌లు బాలీశ్వర్‌రెడ్డి, షరీఫ్, గోవిందయ్య, ఈదుల సరోజమ్మ, నాయకులు స్వామిరెడ్డి, మల్లారెడ్డి, బాలబుజ్జి, షరీఫ్, రఫీ, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే.. సీఎం చంద్రబాబు ధ్యేయం

- సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

కౌతాళం, జూలై22, ప్రభాతవార్త;

సంక్షేమం అంటేనే సీఎం చంద్రబాబునాయుడని (చంద్రన్న), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యమని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు చూడి సురేష్, టీబీ ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పు సుల్తాన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని సులేకేరి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మొదటి యేడాది దాదాపు 11 వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరిచాడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సొసైటీ చైర్మన్‌లు అల్లూరి వెంకటపతిరాజు, మారెప్ప, ఎరిగేరి రామలింగ, సౌద్రి బసవరాజు, కురువ వీరేష్, డా.రాజానంద్, పట్టాభి, తిప్పలదొడ్డి మల్లయ్య, గ్రామ నాయకులు మూలింటి ఈరన్న, బి.హనుమంతు, ఈరన్న, జగన్నాథ్, బుడదొడ్డి చంద్ర, శంకరన్న, పురుషోత్తం, లింగన్న, రసూల్‌సాబ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిఎస్ఐ డయాసిస్ బిషేఫ్ ఎన్నికలో.. గోల్‌మాల్..!?

: ఎన్నికల నియమనిబందనలు పాటించని డీనరి చైర్మన్

: పాస్టెట్ కమిటి మెంబరుల సంతకాలు లేకుండానే తిర్మాణాలు

: ఇష్టారాజ్యంగా వ్యవహరించిన డీనరి చైర్మన్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

: అనర్హులతో ఓటింగ్ జరిపించి ఒకవైపు మొగ్గు

: ఎన్నికల నిబందనలను ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు

: వాట్సాఫ్ ద్వారా ఇంచార్జీ బిషేఫ్ ఎన్నికల అధికారికి ఫిర్యాదు

ఆత్మకూరు,జూలై22,ప్రభాతవార్త:

నంద్యాల సిఎస్ఐ డయాసిస్ పరిధిలో వివిద గ్రామాలు, పట్టణాలలో జరిగిన డీనరి చైర్మన్ ఎన్నికలో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరుపై పాస్టెట్ కమిటి మెంబరులు ఎన్నికల నిబందన ఉల్లంఘన చేసిన డీనరి చైర్మన్‌పై మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని సిఎస్ఐ చర్చి నుంచి ఎన్నికల అధికారికి నంద్యాల ఇంచార్జీ బిషేఫ్ తండ్రికి వాట్సాప్ ద్వారా పాస్టెట్ మెంబరులు ఫిర్యాదు చేసిన్నట్లు సమాచారం. ప్రశ్నించిన వారికి ఎన్నికల నియామనిబందనలు చూపించకుండానే కేవలం తెల్లకాగితాలపై వ్రాసిన వ్రాతలతోనే ఇష్టారాజ్యంగా ఎన్నికలు నిర్వహించుకొని ఈ బిషేఫ్ కౌన్సిల్ ఎన్నికల్లో అనర్హులతో ఓటింగ్ వేయించి తన డీనరు చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకోని ఎన్నికల ఉల్లంఘన చేయడంపై సంఘ పెద్ద మనుషులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వివిద సంఘాల పెద్దలు అగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు పెద్దమనుషులు పట్టణ పరిధిలోనే పాస్టెట్ మెంబరును ఏకగ్రీవంగా ఎన్నుకొని బిషేఫ్ కౌన్సిల్ మెంబరు ఎన్నికలకు డీనరి చైర్మన్‌కు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు నామినేటేడ్ పదవులు ఇచ్చి అతను ఒకవైపు ఓటింగ్‌కు మొగ్గు చూపడం జరిగింది. ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన ఓ మహిళకు పాస్టెట్ మెంబరుగా అవకాశం కల్పించి అదే మహిళకు నామినేటేడ్ పోస్టులో మెంబరుగా ఇచ్చి ఓటు హక్కు కల్పించడంపై దుమ్ముదుమారం రేచింది. పాస్టెట్ ఎన్నికలో డీనరి చైర్మన్‌ల సతిమణులు ఉండకూడదని ఇది వరకే నంద్యాల సిఎస్ఐ డయాసిస్ చర్చి వారు కొన్ని నిబందనలు అమలు చేశారు. అయితే కౌన్సిల్ మెంబరుగా పోటీ చేసే అభ్యర్థులు నంద్యాల డయాసిస్ నుంచి వచ్చిన పాస్టెట్ ఎన్నికల నియమనిబందనలను చూపించాలని ప్రశ్నించిన అతను మాట జారవేసుకుంటూ తప్పించుకుంటు రావడం జరిగింది. క్రైస్తవ మతానికి నమ్ముకోని ఉదయం నుంచి రాత్రి వరకు బైబిల్ చెప్పే గురువులయ్యలు తప్పుడు రాజకీయాలు చేస్తూ అమయాకమైన ప్రజలను మోసం చేసిన సంఘాలలో ఒకరిపై ఒకరు గొడవలు సృష్టించి ఎన్నికల పేరుతో వారి జోబులు ఖాళీగా చేసి డీనరి చైర్మన్‌లు వారి జోబులు నింపుకుంటూ బంగారు రింగుల కోసం నామినేటేడ్ పదవులు ఇచ్చుకుంటూ తమ బైబిల్ బోధన చెబుతున్న ఈ గురువులు ఎన్నికల నియమనిబందనలు ఎందుకు అభ్యర్థుకు చూపించలేకపోయారు అనే విషయం తెలియ్సా ఉంది. ఆత్మకూరు పట్టణంలోని ఎస్పీజిపాలెంలో మంగళవారం జరిగిన పట్టణ బిషేఫ్ కమిటి మెంబరుల ఎంపికలో గోల్‌మాల్ జరిగిన విషయాని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన్నప్పటికి ఒకవైపు మొగ్గు చూపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎన్నికల నియమనిబందనలను పాటించకుండా వెళ్తున్న ఈ డీనరి చైర్మన్‌పై ఎన్నికల అధికారులు న్యాయమైన విచారణ చేసి డయాసిస్ పేరుతో అవినీతి అక్రమాలు చేసి కమిటి మెంబరుల దగ్గర అక్రమ వసూలకు పాల్పడిన ఈ డీనరి చైర్మన్‌ను సస్పెండ్ చేయాలని పలువురు పాస్టెట్ కమిటి మెంబర్లు, గ్రామీణ ప్రాంత సిఎస్ఐ చర్చి సంఘ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు.

నందిశ్వరస్వామికి విశేష పూజలు..!

మహానంది, జూలై, 22, ప్రభాతవార్తః

నంద్యాల జిల్లా మహనందిలో శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వారికి దేవస్థానంలో త్రయోదశి పురస్కరించుకొని శ్రీనందీశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమాలు ఆలయ కార్యనిర్వాహణ అధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవదాని, నాగేశ్వర్‌శర్మ, శాంతారాం బట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపూజాది కాలల్లో నిర్విఘ్నంగా నిర్వహించారు. అనంతరం నందీశ్వరస్వామికి పంచామృతాలతో పూజలు నిర్వహించారు. రుద్రగుండంలో శుద్ధజలాలతో అభిషేకం నిర్వహించారు. నందీశ్వరస్వామికి నూతన వస్త్రాలు, పుష్పార్చనలు చేసి స్వామికి నివేదన సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఇంచార్జీ సూపరింటెండ్ సుబ్బారెడ్డి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

: డా. కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు

కర్నూలు జూలై 22 ప్రభాత వార్త ప్రతినిధి:

జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దేవనకొండ లో మత్తు పదార్థాల వ్యసనం పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా. కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దుర్మార్గుల స్వార్థం తో చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలేలా చేస్తాయని వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరల తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో వివరించారు. ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ గారు మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సందేహం ఉంటె వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా గట్టి బందోబస్తు

: సిఐ గంట సుబ్బారావు

ఆదోని జులై 22 ప్రభాతవార్త: ఆదోని పట్టణ చివర్లో వెలిసిన శ్రీ ఎల్లమ్మ అవ్వ నాలుగవ మంగళవారం కావడంత